# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

సోమవారం 04 డిసెంబర్ 2023 8 పేజీలు




మంథని
**శ్రీధర్ బాబు**
కాంగ్రెస్



మానకొండూర్
**కవ్వంపల్లి సత్యనారాయణ**
కాంగ్రెస్



రామగుండం
**మక్కాన్ సింగ్ ఠాకూర్**
కాంగ్రెస్



చొప్పదండి
**మేడిపల్లి సత్యం**
కాంగ్రెస్



ధర్మపురి
**లక్ష్మణ్‌కుమార్**
కాంగ్రెస్



వేములవాడ
**ఆది శ్రీనివాస్**
కాంగ్రెస్



పెద్దపల్లి
**విజయ రమణరావు**
కాంగ్రెస్

# విజేతలు వీరే

- ఉమ్మడి కరీంనగర్‌లో మిశ్రమ ఫలితాలు
- ఏడు స్థానాల్లో కాంగ్రెస్ .. ఐదు స్థానాల్లో బీఆర్ఎస్ విజయం... సున్నకే పరిమితమైన బీజేపి
- ఓటమి పాలైనా బీజేపి నాయకులు బండి సంజయ్, ఈటెల రాజేందర్ , ధర్మపురి అరవింద్
- మంత్రి కొప్పుల ఈశ్వర్ ఓటమి...

సూర్య కరీంనగర్ ప్రతినిధి

శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మిశ్రమ ఫలితాలు వచ్చాయి. రాష్ట్రంలో అధికారం సాధించిన కాంగ్రెస్ పార్టీకి ఏడు స్థానాలు కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ పార్టీ ఐదు స్థానాలను సొంతం చేసుకుంది. బిజెపి సున్నా స్థానాలకు పరిమితమైంది. బిజెపి నుండి అగ్ర నాయకులు బండి సంజయ్ కుమార్, ఈటెల రాజేందర్ ,ధర్మపురి అరవింద్ ఓటమి పాలయ్యారు. ఉత్కంఠ భరితమైన ఎన్నికల కౌంటింగ్లో కరీంనగర్ నియోజకవర్గం నుండి మంత్రి గంగుల కమలాకర్ విజయం సాధించారు. మరోవైపు బిఆర్ఎస్ నుంచి మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విజయం సాధించారు. మరో మంత్రి అయిన కొప్పుల ఈశ్వర్ ఓటమి పాలయ్యారు. మొత్తానికి కరీంనగర్ ప్రజలు మిశ్రమ తీర్పునిచ్చారు.



కరీంనగర్
**గంగుల కమలాకర్**
బీఆర్ఎస్



సిరిసిల్ల
**కల్వకుంట్ల తారకరామరావు**
బీఆర్ఎస్



జగిత్యాల
**డా. సంజయ్ కుమార్**
బీఆర్ఎస్



కోరుట్ల
**కల్వకుంట్ల సంజయ్ కుమార్**
బీఆర్ఎస్



హుజురాబాద్
**పాడి కౌశిక్‌రెడ్డి**
బీఆర్ఎస్

# ఎన్నికల సిత్రాలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి






















# ధర్మపురిలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గెలుపు

**సూర్య జగిత్యాల**

ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పై 21,692 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. నియోజకవర్గంలో 1,80,451 మంది ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు. 14 టేబుళ్లతో 20 రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేయగా పోస్టల్ బ్యాలెట్స్ తో పాటు ప్రతి రౌండులో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పై కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ మెజారిటీ సాధించారు. మొత్తం 20 రౌండ్లలో 21,692 వేలు మెజారిటీ సాధించారు. వాటిలో కాంగ్రెస్ 90,691, బీఆర్ఎస్ 68,999, బీజేపీకి కేవలం 7243 ఓట్లు పోలయ్యాయి. కాగా అడ్లూరి ఎమ్మెల్యే గా 2004 లో మేడారం నుండి పోటీ చేసి ఓడిపోయారు. ధర్మపురి నియోజకవర్గం నుండి 2009, 2011 ఉప ఎన్నికలు, 2014, 2018 లో వరుసగా పోటీ చేసి ఓడిపోయారు. 6 వ సారి విజయం సాధించారు



## తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి

# సోనియమ్మకు కృతజ్ఞతలు తెలిపారు

**- బి-ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్**

**సూర్య -కోరుట్ల**

తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ఉద్యమ అమరవీరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ కి కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన తెలంగాణ ప్రజలకు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు,భారత్ బచావో స్టేట్ కౌన్సిల్ సభ్యులు పేట భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం కోరుట్లలోని తన కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ మొదటి నుంచి ప్రజలు మార్పు కోరుకున్నారని దానికి తగట్టు గానే కాంగ్రెస్ చేతికి తెలంగాణ ఇచ్చి చక్కని తీర్పునిచ్చారని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాలతో పాటు కోరుట్ల నియోజకవర్గంలో కూడా మేము మద్దతుగా నిలిచినప్పటికి కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఓటమికి గురికావడం బాదకరమని అయిన నిరుత్సాహపడకుండ పార్టీ శ్రేణులకు అండగ వుండాలని కోరారు. నూతన ప్రభుత్వంలో దళిత బహుజన అనగారిన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా పాలకవర్గం నిలుస్తోందని నిరుద్యోగులకు బాసటగా వుంటు ఆరు గ్యారంటీలు అమలు పరుస్తారని పేట భాస్కర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని అంగడి బజార్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా దివ్యాంగులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సామల్ల ప్రాసాద్,పట్టణ అధ్యక్షులు చెంగలి మహేష్ లు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకాలలో వికలాంగులకు ప్రత్యేక 5% రిజర్వేషన్ కేటాయించి వర్తింపజేయాలని, నిరుద్యోగులకు ఉపాధి కల్పన కు సబ్సిడీ రుణాలు అర్హులైన వారందరికీ ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ లో దివ్యాంగులకు అవకాశం కల్పించాలని, ప్రైవేట్ ఉద్యోగాలలో వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేపట్టి, ప్రతి ప్రభుత్వ కార్యాలయలలో ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేసి,వారి సమస్యలను స్వతరమే పరిష్కరించాలన్నారు. వైకల్యం ఉన్న ప్రతి దివ్యంగునికి ప్రభుత్వం వాహనం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కండ్లపల్లి రాజారామ్,కార్యదర్శి పసుల గంగాధర్,సభ్యులు ఎల్లమల తిరుపతి, గంగ రాజం, మధిర రాజేందర్, బాలయ్య,రాజన్న ముత్తయ్య, మురారి తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో ఎగిరిన కాంగ్రెస్ జెండా :

**36 వేల మెజారిటీతో గెలిచిన మేడిపల్లి సత్యం**

**సూర్య, చొప్పదండి**



చొప్పదండిలో ఎట్టకేలకు కాంగ్రెస్ జెండా ఎగిరింది. కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం 36,910 ఓట్ల మెజారిటీ తో ఘన విజయం సాధించారు. బిఆరెస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ 52,847 ఓట్ల తో రెండవ స్థానంలో నిలవగా బిజెపి అభ్యర్థి బోడిగే శోభ కు 26,507 ఓట్ల తో 3వ స్థానానికి పరిమితం అయ్యారు. కాగా 24 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత చొప్పదండిలో కాంగ్రెస్ జెండా ఎగిరింది.



## కోరుట్ల లో సంజయ్ గెలుపుతో సంబురాలు

**సూర్య, మెట్ పల్లి టౌన్**

కోరుట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ శాసనసభా ఎన్నికల్లో విజయం సాధించడంతో బి ఆర్ ఎస్ శ్రేణులు సంబరాలు చేపట్టారు. కల్వకుంట్ల సంజయ్ తన ప్రత్యర్థి అయిన ధర్మపురి అరవింద్ పై పదివేల మెజారిటీతో విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఎమ్మెల్యే ఇంటి ముందు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అందరు కలిసి ఆనందంతో టపాసులు కాలుస్తూ విజయ సంబరాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**సూర్య, వీణవంక**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల వీణవంక మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు జై కాంగ్రెస్ అని నినాదాలు చేస్తూ జై సోనియమ్మ అంటూ టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ విజయం.. నాయకుల సంబరాలు

**సూర్య - కథలాపూర్**



వేములవాడ నియోజక వర్గం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పటాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఆది వారం రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలు వెలువడి కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో కార్యకర్తలు గ్రామాల్లో వాడ వాడలా తిరుగుతు జై కాంగ్రెస్, జై ఆది శ్రీనివాస్, జై రేవంత్ రెడ్డి నినాదాలు చేస్తు సంబరాలు నిర్వహించి స్వీట్స్ పంపిణీ చేశారు

## జగిత్యాల ఎమ్మెల్యేగా డా.సంజయ్ కుమార్ గెలుపు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యేగా డా. సంజయ్ కుమార్ తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిపై 15822 ఓట్ల మెజారిటీతొ గెలుపొందారు. మల్యాల మండలం నూకపల్లి శివార్లలోని వి ఆర్ కే కళాశాలలో ఆదివారం జరిగిన ఓట్ల లెక్కిం పులో జగిత్యాల నియోజక వర్గం 19 రౌండ్లు లెక్కించగా బి ఆర్ ఎస్ అభ్యర్థి డా. సంజయ్ కుమార్ 70243 ఓట్లు సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డికి 54421, బిజెపి అభ్యర్థి డా. బోగ శ్రావణికి 42138 ఓట్లు వచ్చాయి. కాగా డా. సంజయ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గానికి రెండవ సారి ఎమ్మెల్యేగా గెలుపొందడం పట్ల ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పొనుగోటి శ్రీనివాసరావు (బాపు) చిత్రపటానికి పాలాభిషేకం



**సూర్య ఎండపల్లి**

పాత గూడూరు అటో యూనియన్ సభ్యుల సంక్షేమానికి అభ్యున్నతికి కృషి చేస్తూ అను నిత్యం గ్రామాభివృద్ధికి పెద్దన్న పాత్ర పోషించిన పోనుగోటి శ్రీనివాస రావు (బాపు) కు ఆదివారం గ్రామ కూడలి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అధ్యక్షుడు పుప్పాల సతీష్ అధ్వర్యంలో పిఎస్ఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వగ్రామంలో స్వతహాగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల నిర్వహించారని గ్రామస్థులు ఆపద్బాంవుడిగా నిలిచారని అన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు చెరుకూరి అనిల్, సభ్యులు సురేందర్, జితేందర్ రవి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నియోజకవర్గం



విజేత : గంగుల కమలాకర్
( బిఆర్ఎస్) మెజారిటీ:3,169
**ఓట్లు : 92,174**



రెండవ స్థానం : బండి సంజయ్
( బిజెపి)
**ఓట్లు : 89,005**



మూడవ స్థానం : పురుమళ్ళ శ్రీనివాస్
(కాంగ్రెస్)
**ఓట్లు : 40,052**

## హుజురాబాద్ నియోజకవర్గం



విజేత : పాడి కౌశిక్ రెడ్డి
( బిఆర్ఎస్) మెజారిటీ:16,873
**ఓట్లు : 80,333**



రెండవ స్థానం : ఈటల రాజేందర్
( బిజెపి)
**ఓట్లు : 63,460**



మూడవ స్థానం : వొడితల ప్రణవ్
(కాంగ్రెస్)
**ఓట్లు : 53,164**

## మానకొండూర్ నియోజకవర్గం



విజేత : కవ్వంపల్లి సత్యనారాయణ
(కాంగ్రెస్), మెజారిటీ:32,365
**ఓట్లు : 96,773**



రెండవ స్థానం : రసమయి బాలకిషన్
( బిఆర్ఎస్)
**ఓట్లు : 64,408**



మూడవ స్థానం : ఆరెపల్లి మోహన్
( బిజెపి)
**ఓట్లు : 14,879**

## చొప్పదండి నియోజకవర్గం



విజేత : మేడిపల్లి సత్యం
(కాంగ్రెస్), మెజారిటీ:37,439
**ఓట్లు : 90,395**



రెండవ స్థానం : సుంకె రవిశంకర్
( బిఆర్ఎస్)
**ఓట్లు : 52,956**



మూడవ స్థానం : బొడిగే శోభ
( బిజెపి)
**ఓట్లు : 26,669**

## సిరిసిల్ల నియోజకవర్గం



విజేత : కల్వకుంట్ల తారక రామారావు
( బిఆర్ఎస్) మెజారిటీ:29687
**ఓట్లు : 89244**



రెండవ స్థానం : కేకే మహేందర్ రెడ్డి
(కాంగ్రెస్)
**ఓట్లు : 59557**



మూడవ స్థానం : రాణి రుద్రమ రెడ్డి
( బిజెపి)
**ఓట్లు : 18328**

## వేములవాడ నియోజకవర్గం



విజేత : ఆది శ్రీనివాస్
(కాంగ్రెస్), మెజారిటీ:14581
**ఓట్లు : 71451**



రెండవ స్థానం : చల్ మెడ లక్ష్మీనరసింహారావు
( బిఆర్ఎస్)
**ఓట్లు : 56870**



మూడవ స్థానం : చిన్నమనేని వికాస్ రావు
( బిజెపి)
**ఓట్లు : 29710**

## పెద్దపల్లి నియోజకవర్గం



విజేత : చింతకుంట విజయ రమణ రావు
(కాంగ్రెస్), మెజారిటీ : 55,108
ఓట్లు : 1,18,888



రెండో స్థానం : దాసరి మనోహర్‌రెడ్డి
(బీఆర్ఎస్)
ఓట్లు : 63,780



మూడో స్థానం : దాసరి ఉష
(బీఎస్పీ)
ఓట్లు : 10,315

## రామగుండం నియోజకవర్గం



విజేత : మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్
(కాంగ్రెస్), మెజారిటీ : 56,794
ఓట్లు : 92,227



రెండో స్థానం : కోరుకంటి చందర్
(బీఆర్ఎస్)
ఓట్లు : 35,433



మూడో స్థానం : కందుల సంధ్యారాణి
(బీజేపీ)
ఓట్లు : 12,966

## మంథని నియోజకవర్గం



విజేత : దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
(కాంగ్రెస్), మెజారిటీ:30,787
ఓట్లు : 1,02,375



రెండో స్థానం : పుట్ట మధుకర్
(బీఆర్ఎస్)
ఓట్లు : 71,588



మూడో స్థానం : చందుపట్ల సునీల్‌రెడ్డి
(బీజేపీ)
ఓట్లు : 5,680

## జగిత్యాల నియోజకవర్గం



విజేత : సంజయ్ కుమార్
(బిఆర్ఎస్), మెజారిటీ:15,822
ఓట్లు : 70,243



రెండో స్థానం : జీవన్ రెడ్డి
(కాంగ్రెస్)
ఓట్లు : 54,421



మూడో స్థానం : భోగ శ్రావణి
(బీజేపీ)
ఓట్లు : 42,138

## కోరుట్ల నియోజకవర్గం



విజేత : కల్వకుంట్ల సంజయ్
(బిఆర్ఎస్), మెజారిటీ:10,305
ఓట్లు : 72,115



రెండో స్థానం : ధర్మపురి అరవింద్
(బీజేపీ)
ఓట్లు : 61,810



మూడో స్థానం : జువ్వాడి నర్సింగరావు
(కాంగ్రెస్)
ఓట్లు : 39,647

## ధర్మపురి నియోజకవర్గం



విజేత : అడ్లూరి లక్ష్మణ్ కుమార్
(కాంగ్రెస్), మెజారిటీ - 21,692
ఓట్లు : 90,691



రెండో స్థానం : కొప్పుల ఈశ్వర్
(బీఆర్ఎస్)
ఓట్లు : 68,999



మూడో స్థానం : ఎస్.కుమార్
(బీజేపీ)
ఓట్లు : 7,345

# కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

## - గంగారంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు.

## - అధిక మెజార్టీ ఇచ్చిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు అధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి సీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గంలోనే గ్రామ ఓటర్లు సుమారు 1079 ఓట్ల అత్యధిక అఖండ భారీ మెజార్టీ ఇచ్చిన ఓటర్లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ఈద రాజమ్మ సత్యనారాయణ రెడ్డి, బాలే మల్లేశ్వరి సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ గుడ్ల సంపత్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ముసుకు కొండాల్, గ్రామ శాఖ అధ్యక్షులు నేదురు రమేష్, ముస్కు మధుకర్, నాయకులు మేడి అశోక్ గౌడ్, కాల్వ వేమారెడ్డి, అనుముల



రాజిరెడ్డి, నోముల కిరణ్, ఆవుల రామన్న, రానవేన రవి, చీర ఒదేలు,ముసుకు సతీష్, జంగిలి రాజేష్, అనుముల బుచ్చయ్య,చేర్ల రవి, రానవేన రామస్వామి,గోనె దేవేందర్, ఆవుల సాయి, పెండ్లి రవి, ముసుకు సంజీవ్,బండారి లింగయ్య, మేడిద సంపత్, పెండ్లి రాజిరెడ్డి, ముస్కు అనంతరెడ్డి, జూనుమాల రాజ్ కుమార్, బండారి సంపత్, బండారి శంకర్, శ్రీనివాస్,కుమార్, సదయ్య, లింగారెడ్డి, రాజయ్య, సంపత్, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సార్వత్రిక ఎన్నికల్లో పెద్దపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు 55 వేల పైచిలుకు భారీ మెజార్టీతో గెలుపొందడంపై కాల్వ శ్రీరాంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల ఓటర్లు ఆయా గ్రామాల్లో కలిపి మండల స్థాయిలో 8వేల 5 వందల ఓట్ల భారీ మెజార్టీ ఇచ్చిన ఓటర్లందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు యండి మునీర్. జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య గౌడ్, ఎంపీటీసీ రావి సదానందం, నాయకులు డొంకెన మొగిలి, ఎండి సజ్జు, బంగారు రమేష్, మాదాసి సతీష్, అల్లం దేవేందర్, ఆరెల్లి రమేష్, రానవేన శ్రీనివాస్, పోచాల సదానందం, రామిడి తిరుపతిరెడ్డి, మొగిలి సదానందం, పనాస మల్లయ్య,జనగామ రవి, వెల్తురు రమేష్, రానవేన క్రాంతి, సబ్బని రాజమల్లు,సోన్నాయి టెంకం శివరామకృష్ణ, దాసరి స్వామి, గోలి సుధాకర్, కలవేన రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విజయ రమణారావు గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**సూర్య - సుల్తానాబాద్**

పెద్దపల్లి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు భారీ మెజారిటీతో గెలుపొందడం పట్ల ఆదివారం సుల్తానాబాద్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చి, సీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పట్టణంలోని గాంధీనగర్ తోపాటు పలు వార్డుల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా డీజే చప్పుళ్ళ మధ్య డాన్సులు చేసి ఆనందంగా గడిపారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి విజయోత్సవాలు చేసుకున్నారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకుని విజయ రమణారావు గెలుపును ఆనందంగా విజయోత్సవాలు నిర్వహించారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**సూర్య, శంకరపట్నం**



మానకొండూర్ ఎమ్మెల్యే గా గెలుపొందినందున డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు శంకరపట్నం లో మండల శాఖ పిసిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరిగాయి. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి పెట్రోల్ పంప్ వరకు భారీగా కార్యకర్తలు, నాయకులు టపాసులు పేలుస్తూ ఎమ్మెల్యే గెలుపు విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా, నియోజవర్గ, మండల, గ్రామ శాఖ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజా తీర్పును గౌరవిస్తాం....

**- వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్,**

హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తానని ప్రజా సమస్యలపై స్పందిస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు ఓడిపోయినప్పటికీ ఎవరు అధైర్య పడనవసరం లేదని అందరికీ అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు.






## కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



అసెంబ్లీ ఎన్నికల్లో 55 వేల108 ఓట్ల భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు గెలుపొందారు. మండలంలోని రాఘవపూర్ గ్రామం వద్ద కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు ఎమ్మెల్యే గా గెలుపొందడంతో రాఘవపూర్ సర్పంచ్ ఆడపు వెంకటేశం ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా గెలుపొందిన విజయ రమణారావుకు క్రేన్ సహాయంతో భారీ గజమాల మెడలో వేశారు. డీజే పాటలతో టపాసులతో బాణా సంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

**గ్రామ గ్రామాన సంబరాలు**

కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు భారీ మెజార్టీతో గెలుపొందడంతో గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణా సంచా, టపాసులు పేల్చారు.

## మంథనిలో 5వసారి భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన దుద్దిల్ల శ్రీధర్ బాబు

**సూర్య మంథని**



పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం లో నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో మంథని ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ పై 30,475 పై చిలుకు ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఈ క్రమంలో మంథని రిటర్నింగ్ అధికారి వి హనుమాన్ నాయక్ శ్రీధర్ బాబుకు ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలు నిత్యవసరమని గుర్తించి, ప్రజలకు గూడు, గుడ్డ, నీరు అవసరమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత హామీ ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## మేడిపల్లి గెలుపుతో చొప్పదండిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి ఎమ్మెల్యే గా మేడిపల్లి సత్యం భారీ మెజారిటీతో గెలుపొందిన నేపథ్యంలో చొప్ప ండి నియోజకవర్గం అంతటా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. చొప్పదం డిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, రుక్మాపూర్ లో సర్పంచ్ చిలుక లింగయ్య,సీనియర్ నాయకులు ముద్దసాని రంగన్న ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్ లు పంచి పెట్టారు. తెలంగాణ చౌరస్తా నుండి పట్టనంలో డిజె సౌండ్ ల తో ర్యాలీ నిర్వహించారు.

## జమ్మికుంటలో బిఆర్ఎస్ నేతల సంబరాలు

**సూర్య, జమ్మికుంట**



హుజరాబాద్ నియోజక వర్గం లో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి 17వేల పైచిలుకు ఓట్లతో గెలుపొం దడం పట్ల జమ్మికుంటలో నాయకులు సంబరాలు జరుపు కు న్నారు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు కౌశిక్ రెడ్డి పట్టుదలతో గెలుపు సాధ్యమైందని అన్నారు విజయానికి సహకరించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా ప్రతిపక్షంలో ఉన్నా కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పొనగంటి సంపత్ కౌన్సిలర్లు పోనగంటి రాము రావికంటి రాజకుమార్ నాయకులు యాదా సతీష్ మురళి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# రాజన్న సన్నిధిలో.. కాంగ్రెస్ జెండా

- వేములవాడలో తొలిసారి కాంగ్రెస్ విజయం - 71451 ఓట్లు సాధించిన ఆది శ్రీనివాస్
- 14581 మెజార్టీతో గెలుపు కైవసం - వేములవాడను అభివృద్ధి పథంలో నడిపిస్తా: ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన వేములవాడ నియోజకవర్గంలో తొలిసారి కాంగ్రెస్ జెండా ఎగిరింది. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఏర్పడిన వేములవాడ అసెంబ్లీకి ఇప్పటివరకు నాలుగుసార్లు ఎన్నికలు జరిగాయి. చెన్నమనేని రమేష్ బాబు ఆది శ్రీనివాస్ పై ఎమ్మెల్యేగా గెలుపొందుతూ వచ్చారు. తాజాగా ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ 71451 ఓట్లతో ఘన విజయం సాధించారు. బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు 56870 ఓట్లు సాధించారు. ఆయన పై ఆది శ్రీనివాస్ 14581 ఓట్ల మెజారిటితో గెలుపొందారు. బిజేపి అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు 29730 ఓట్లు సాధించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడారు. నీళ్ళు, నిధులు, నియామకాల పేరుతూ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రంలో అడుగడుగునా ప్రజలను మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని గుర్తుచేశారు. లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరిట కోట్లాది రూపాయలు దండుకుందని, ఇంటింటికీ త్రాగు నీరు అందిస్తామని చెప్పి, ఎందుకు పనికి రాకుండా చేశారని గుర్తుచేశారు. వ్యవసాయానికి సాగు నీరందిస్తామని అందించలేదని అన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క డబులు బెడ్ రూం ఇవ్వలేదని, దళిత బందు అండలేదని, బీసీ బందు పేరిట ఓట్లు దండుకునే ప్రయత్నం చేసిందన్నారు. బీఆర్ఎస్ లో ఒక కేసీఆర్



కుటుంబమే బాగు పడిందని, బడుగు, బలహీన వర్గాల ప్రజలు మాత్రం అభివృద్ధి చెందలేదని అన్నారు. వేములవాడ అభివృద్ధి జరగలేదని, రాజన్న ఆలయానికి ఏటా వంద కోట్లు ఇస్తామని చెప్పి, అభివృద్ధిని ముందుకు సాగించలేదని తెలిపారు. ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర వ్యతిరేఖతతో ఉన్నారని, అందుకే మార్పు కోరుకున్నారని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజక అభివృద్ధికి సాయశక్తులా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేపట్టారు.

## ప్రజల తీర్పును శిరసా వహిస్తాం

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసా వహిస్తూ,రానున్న రోజుల్లో ప్రజల ఆకాంక్ష మేరకు పనిచేస్తామని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాస్కాప్ చైర్మన్ కొండూరు రవీందర్రావు వెల్లడించారు.సిరిసిల్ల తెలంగాణ భవనంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తోట ఆగయ్య,కొండూరి రవీందర్ రావు మాట్లాడుతూ... పది సంవత్సరాలుగా తెలంగాణ ప్రజల నమ్మకానికి అనుగుణంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేసిందని సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ అనేక పథకాలను అమలు చేశాడని అన్నారు.ప్రజలు ఇచ్చిన తీర్పు ను శిరసావహిస్తూ ప్రజలు ఏది చేయమంటే అది చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని సిరిసిల్లలో కేటీఆర్ గెలుపుకు సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్,సెస్ చైర్మన్ రామారావు,టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగరావు,గోపాలరావు,అగ్గి రాములు తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లిలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజలందరూ మార్పును కోరుకున్నారని ఆ మార్పులో భాగంగానే ఇవాళ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని తెలంగాణ ,ప్రజలను గత పది సంవత్సరాలుగా పట్టిపీడించిన అప్రా ప్రజాస్వామిక పరిపాలన, అవినీతి పరిపాలన కొనసాగిస్తున్న బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి ప్రజలు విసిగివేసి ఈ యొక్క బి ఆర్ ఎస్ పార్టీని గద్దె దింపి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకున్నారని తెలిపారు. మరోవైపు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి ఓడిపోవడం బాధాకరమని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు హరిలాల్, గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రమౌళి, కిసాన్ సెల్ అధ్యక్షులు లెంకల రాజు, బాబాయ్ చెరువు గ్రామ శాఖ అధ్యక్షులు మదన్ లాల్, సీనియర్ నాయకులు లక్ష్మణ్, కాంతయ్య, రాజేశం, ప్రశాంత్ ,కుమార్ చంద్రయ్య, తిరుపతి, సంతోష్ గోపాల్, నరసయ్య, లింబాద్రి, సంజీవ్, దేవానందం తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల ప్రాంత ప్రజలు ప్రశాంతత కోరుకుంటున్నారని ఎవరైనా అరాచక శక్తులు ప్రశాంతతను దెబ్బతీస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కేకే మహేందర్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తం గా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పై సిరిసిల్ల పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు గాంధీ చౌక్ వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్లలో మాఫియా రాజ్యమేలుతోందని దాని కట్టడి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ఇప్పటికైనా ఎవరైనా సిరిసిల్లలో మాఫియా రాజ్యం చేస్తామని వస్తే ఊరుకునేది లేదని,సిరిసిల్లలో అవినీతి జరగకుండా కాంగ్రెస్ పార్టీ పటిష్ట చర్యలు చేపడుతుందని అన్నారు.అధికారులు కూడా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తొత్తులుగా మారడం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని కేకే మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు

## ఆది గెలుపుతో స్వగ్రామంలో అంబరాన్నంటిన సంబరాలు



**సూర్య రుద్రంగి**

గత నెల 30వ తేదీన తెలంగాణ శాసనసభ ఎన్నికలు జరగగా కౌంటింగ్ నిన్న జరిపి ఎన్నికల సంఘం ఫలితాలు వెల్లడించగా వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆది శ్రీనివాస్ 14,913 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఆయన గెలుపును ఆకాంక్షిస్తూ స్వగ్రామం రుద్రంగిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ నుండి ఇందిరాచౌక్ మీదుగా ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలి వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రుద్రంగి గ్రామస్తుడు ఒక బలహీనవర్గాల బీసీ బిడ్డ వేములవాడ నుండి శాసనసభ్యులు ఎన్ని కోవడం చాలా సంతోషమన్నారు. ఆది శ్రీనివాస్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి వారు పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.






## ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలుపొందారు. ఆదివారం చేపట్టిన లెక్కింపులో సమీప భారాస అభ్యర్థి చలిమెడ లక్ష్మి నరసింహారావుపై 14,581 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన అనంతరం కౌంటింగ్ పరిశీలకులు ఉదయన్ సిన్హా, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ ల సమక్షంలో రిటర్నింగ్ అధికారి మధు సూదన్ గెలుపు పత్రాన్ని ఆది శ్రీనివాస్ కు అందజేశారు.

**-అంబరాన్ని అంటిన సంబురాలు**



వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ ఘన విజయం సాధించడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. లెక్కింపు పూర్తి కాగానే విజయం సాధించిన తర్వాత అగ్రహారం ఆంజనేయ స్వామి ఆలయంలో, వేములవాడ శ్రీ రాజేశ్వర స్వామి ఆలయంలో ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడె మొక్కులు చెల్లించుకున్నారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

## సత్యం గెలుపుతో సంబరాలు



**సూర్య బోయిన్ పల్లి**

చొప్పదండి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం గెలుపొందడంతో బోయినపల్లి మండలంలో వరదవెల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రదీప్ కుమార్ అధ్వర్యంలో లో సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి టపాసులు పేర్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడిపల్లి సత్యం గెలుపుతో కొత్త ఉత్సహాం నిండుకుందని ముంపు గ్రామమైన వరదవెల్లికి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేర్చలేకపోయారని మేడిపల్లి సత్యం హయాంలో నెరవేరుతుందని ఆశ బావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీచర వేణుగోపాల్ రావు ,మాంధల వంశీ గొట్ల వెంకటేశం, శ్రీకాంత్ రెడ్డి, పిచర హనుమంతరావు ,మాదల చంద్రయ్య, అజయ్, రఘు, నాగరాజు, అనిల్ రాములు ఉన్నారు

# ఐదవ సారీ.. కేటీఆరే..



### - సిరిసిల్ల లో ఎగిరిన గులాబీ జెండా..- కేటీఆర్ కు మరోసారి పట్టం కట్టిన సిరిసిల్ల ప్రజలు

### - 29 వేలకు పైగా మెజారిటీతో గెలుపు - కాంగ్రెస్ బిజెపిలకు పెరిగిన ఓట్ల శాతం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఐదవ సారీ కల్వకుంట్ల తారక రామారావు ఎన్నికయ్యారు. కారు తన జోరుని చూపించగా సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను ఎగరవేశారు. ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి పై టిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల తారక రామారావు 29687 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఆది నుంచి కేటీఆర్ తన ఆధిక్యతను ప్రదర్శించారు.ప్రతి రౌండ్ లోను స్వల్ప మెజారిటీని సాధిస్తూ చివరకు 29 వేలకు పైగా ఆధిక్యతను సాధించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించక ముందు నుండి కూడా సిరిసిల్ల ప్రజలు కేటీఆర్ ను ఆదరిస్తూ వస్తున్నారు.ఈ కోవలోనే మరోసారి సిరిసిల్ల ప్రజలు కల్వకుంట్ల తారక రామారావుకు పట్టం కట్టారు. సిరిసిల్లలో గులాబీ జెండా ఎగరవేశారు.అయితే లక్ష ఓట్లకు పైగా మెజార్టీ సాధిస్తాం అన్న నమ్మకంతో ఎలక్షన్లో పోటీ చేసిన కేటీఆర్ కు అంత మెజారిటీ మాత్రం దక్కలేదు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తున్న నేపథ్యంలో సిరిసిల్లలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి గట్టి పోటీనే ఇచ్చారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల తారక రామారావుకు 89244 ఓట్లు రాగా సమీప కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డికి 59577 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి రాణి రుద్రమ రెడ్డికి 18328, బీఎస్పీ అభ్యర్థి పిట్టల భూమేష్ కు7585 ఓట్లు పోలయ్యాయి. గతంలో కంటే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి, బి.ఎస్.పి పార్టీలు మెరుగైన ఓటు బ్యాంకును సాధించాయి.

**- కానరాని పద్మశాలి వాదం**

సిరిసిల్ల నియోజకవర్గంలో మెజారిటీ సామాజిక వర్గమైన పద్మశాలి వాదం ఈ ఎన్నికల్లో కనిపించలేదు. పద్మశాలి సామాజిక వర్గం నుండి పోటీలో నిలబడ్డ అభ్యర్థులకు పెద్ద సంఖ్యలో ఓట్లు వస్తాయని, టిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల తారక రామారావు గెలుపు ఓటములను ప్రభావితం చేస్తారని అంతా ఊహించారు.దానికి తగ్గట్టే పద్మశాలి సామాజిక వర్గం నుండి పోటీ చేసిన ఇండిపెండెంట్ అభ్యర్థి లగిశెట్టి శ్రీనివాస్ తో పాటు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి పోటీ చేసిన పత్తిపాక సురేష్లు విస్తృతంగా ప్రచారం చేశారు. ఒక దశలో మెజారిటీ సామాజిక వర్గమైన పద్మశాలి ఓట్లు చీలి బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల తారక రామారావు, కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్రెడ్డి ల గెలుపు ఓటముల పై ప్రభావం చూపుతాయని విశ్లేషించారు. అయితే అందరి అంచనాలకు భిన్నంగా ఈ ఎన్నికల్లో పద్మశాలి వాదం కనిపించలేదు. ఇండిపెండెంట్ అభ్యర్థి లగిశెట్టి శ్రీనివాస్ కు 2568 ఓట్లు రాగా, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి పోటీ చేసిన పత్తిపాక సురేష్ కు1166 ఓట్లు మాత్రమే వచ్చాయి.

# సిరిసిల్లలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల ప్రాంత ప్రజలు ప్రశాంతత కోరుకుంటున్నారని ఎవరైనా అరాచక శక్తులు ప్రశాంతతను దెబ్బతీస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కేకే మహేందర్ రెడ్డి హెచ్చరించారు.
రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పై సిరిసిల్ల పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు గాంధీ చౌక్ వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్లలో మాఫియా రాజ్యమేలుతోందని దాని కట్టడి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ఇప్పటికైనా ఎవరైనా సిరిసిల్లలో మాఫియా రాజ్యం చేస్తామని వస్తే ఊరుకునేది లేదని,సిరిసిల్లలో అవినీతి జరగకుండా కాంగ్రెస్ పార్టీ పటిష్ట చర్యలు చేపడుతుందని అన్నారు.అధికారులు కూడా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తొత్తులుగా మారడం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని కేకే మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,చక్రధర్ రెడ్డి,నాగుల సత్యనారాయణ గౌడ్,దొమ్మాటి నరసయ్య, చొప్పదండి ప్రకాష్ ఎల్లే లక్ష్మీనారాయణ,వైద్య శివప్రసాద్,కాముని వనిత,వెలుముల స్వరూప, ఆడేపు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# ఈటల కోటను బద్దలు కొట్టిన కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మలుచుకున్న కంచు కోటను 2023 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా పాడి కౌశిక్ రెడ్డి బద్దలు కొట్టారు. ఆదివారం విడుదలైన హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గం ఎన్నికల్లో ఈటల రాజేందర్ పై 16,873 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి ఈటల రాజేందర్ పై ఉన్న కసిని నిలబెట్టుకున్నాడు. 2018 లో హుజురాబాద్ నియోజకవర్గం నుండి ఈటల రాజేందర్ టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేయగా కాంగ్రెస్ పార్టీ నుండి పాడి కౌశిక్ రెడ్డి పోటీ చేశారు. కాగా ఎన్నికల్లో ఈటల రాజేందర్ 43 వేల 719 ఓట్ల మెజార్టీతో పాడి కౌశిక్ రెడ్డి పై గెలిచినప్పటికీ కౌశిక్ రెడ్డి మాత్రం ఈటల రాజేందర్ కు గట్టి పోటీ ఇచ్చారు. ఒక దశలో ఈటల గెలుపు కష్టమనే ప్రచారం జరిగింది. కానీ ఈటల తీవ్రంగా కృషి చేయడం వల్ల విజయం సాధించారు. తర్వాత జరిగిన పరిణామంలో కౌశిక్ రెడ్డి టిఆర్ఎస్ లో చేరారు. 2021 లో జరిగిన ఉప ఎన్నికల్లో సెంటిమెంటుతో విజయం సాధించిన ఈటల రాజేందర్ ను ఎలాగైనా ఓడించాలనే పట్టుదలతో కౌశిక్ రెడ్డి తీవ్రంగా కృషి చేశారు. ఈటల రాజేందర్ ను నియోజకవర్గంలో చెక్ పెట్టాలంటే కౌశిక్ రెడ్డి లాంటి యువకుడు ఉంటేనే బాగుంటుందనే ఉద్దేశంతో టిఆర్ఎస్ అధిష్టానం ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో పాటు ప్రభుత్వ విప్ పదవి కూడా ఇచ్చారు. దీంతో కౌశిక్ రెడ్డి నియోజకవర్గాల్లో పట్టు సాధించడం కోసం ఎన్నికలు లేకపోయినప్పటికీ కాలికి బలపం కట్టకుండా ఇంటింటికి గడపగడపకు తిరిగారు. పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ నేరుగా ప్రజలతో సంబంధాలు కొనసాగించారు. టికెట్ ప్రకటించక ముందు నుండే కౌశిక్ రెడ్డి నియోజకవర్గ పర్యటన చేశారు. నామినేషన్ వేసిన దగ్గర నుండి ఒక పద్ధతి ప్రకారం ప్రచారం నిర్వహిస్తూ ప్రత్యర్థుల అంచనాలకు చిక్కకుండా వ్యూహాలు పన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి ప్రణవ్ బాబు కు టికెట్ రావడంతో కొంత మేరకు కాంగ్రెస్ గెలుస్తుంది అనే ప్రచారం జరిగినప్పటికీ కౌశిక్ రెడ్డి మాత్రం తను అనుకున్నట్లుగా ప్రచారం నిర్వహించారు. ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ నియోజకవర్గంలో రెండు సార్లు పర్యటన చేశారు. ఈటల రాజేందర్ హుజురాబాద్ తో పాటు గజ్వేల్ కూడా పోటీ చేస్తామని చెప్పడంతో ప్రజలు కొంతమేరకు ఈటల రాజేందర్ ఇక ఇక్కడ ఉండదని గజ్వేల్ కే పరిమితమైతాడని ప్రచారం జరిగింది. రెండు చోట్ల విజయం సాధిస్తారని ఈటల రాజేందర్ భావించడం తప్పు అయిందని బిజెపి నాయకులు, కార్యకర్తలు వాపోతున్నారు. ప్రజలు ఏడుసార్లు గెలిపించిన తర్వాత కూడా మరో ప్రాంతంలో నిలబడడం కూడా ఓటమికి కారణమైంది. కాగా ప్రతి సర్వేలోనూ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ విజయం సాధిస్తారని రావడంతో కౌశిక్ రెడ్డి గెలుపు కష్టమని ప్రజలు భావించారు. కానీ మొక్కవోని ధైర్యంతో కౌశిక్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. దీనికి తోడు ఆయన సతీమణి పాడి శాలిని రెడ్డి ఆయన కూతురు శ్రీనిక రెడ్డిలు సైతం నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు తిరుగుతూ ఒక్కసారి గెలిపించాలని వేడుకోవడం మహిళలు కౌశిక్ రెడ్డి ని గెలిపించాలని భావన పెరిగింది. ఈటల రాజేందర్ ప్రచారానికి రాకపోవడం, ప్రచార బాధ్యత అంతా ఆయన సతీమణి జమునా రెడ్డి చూడడం కొంత మేరకు ప్రజల్లో ఒక రకమైన అభిప్రాయాన్ని కలిగించింది. ఏది ఏమైనా ఏడుసార్లు గెలిచి ఎనిమిదవ సారి కౌశిక్ రెడ్డి చేతిలో ఓడిపోవడం పట్ల టిఆర్ఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల పాటు నియోజకవర్గానికి దూరమైన ఈటలను ప్రజలు కూడా దూరం పెట్టారని టిఆర్ఎస్ నాయకులు అంటున్నారు.

# రామగుండం హస్తం కైవసం

### -1989 తర్వాత మళ్లీ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలు

### -56,794 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందిన మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

### -అంబరాన్ని అంటిన సంబరాలు

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం నియోజకవర్గ ప్రజలు అధికార బీఆర్ఎస్ పార్టీకి ఊహించని రీతిలో షాక్ ఇవ్వడంతో ఆ పార్టీ శ్రేణులు ఒక్కసారిగా బిత్తర పోయారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మధ్య నువ్వా నేనా అన్నట్టుగా గట్టి పోటీ ఉన్నప్పటికీ, ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఒక్కసారిగా అందరికీ మైండ్ బ్లాక్ అయింది. వివరాల్లోకి వెళితే గత నెల 30న రామగుండం అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో 2,21,232 మంది ఓటర్లకు గాను 1,51,416 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ కు 35,433 ఓట్లు రాగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కు ఏకంగా.. ఎవరు ఊహించని విధంగా 92,227 ఓట్లతో ప్రత్యర్థి పై 56,794 ఓట్ల మెజారిటీతో గెలుపొందడంతో ఇక్కడ కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించిందనే చెప్పుకోవచ్చు. రామగుండం నియోజకవర్గంలో మొత్తం 23 మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయగా బహుజన సమాజ్ పార్టీ నుండి పోటీ చేసిన అంబటి నరేష్ యాదవ్ కు 853 ఓట్లు, బిజెపి నుండి పోటీ చేసిన సంధ్యారాణికి 12,966 ఓట్లు, తెలంగాణ లేబర్ పార్టీ నుండి పోటీ చేసిన గొర్రె రమేష్ కు 534, అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ నుండి పోటీ చేసిన సామల అరవింద్ కు 627 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా ఇండిపెండెంట్ గా బరిలోకి దిగిన కాంపల్లి రఘు బాబుకు 628, మంచికట్ల దయాకర్ కు 811, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణకు 4,048 ఓట్లు రాగా మిగతా వారికి 500 లోపు మాత్రమే ఓట్లు వచ్చినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అదేవిధంగా నోటాకు 1,572 ఓట్లు, టెండర్డ్ ఓట్లు 233 వచ్చినట్లు అధికారులు ప్రకటించారు. మొత్తానికి కాంగ్రెస్ పార్టీ 1989 తర్వాత రామగుండంలో గెలుపొందడం పట్ల ఆ పార్టీ శ్రేణుల ఆనందానికి, సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. మేడారం నియోజకవర్గంగా ఉన్న సమయంలో 1989 లో దివంగత మాతంగి నరసయ్య ఎమ్మెల్యేగా గెలుపొందగా ఆ తదుపరి 1994 నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి ప్రతిసారి ఓటమి పాలవుతూ వస్తున్నారు. 2009లో మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసేందుకు నామినేషన్ వేసినప్పటికీ పార్టీ హై కమాండ్ ఒత్తిడితో ఉపసంహరించుకున్నారు. ఆ తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగిన రాజ్ ఠాకూర్ ఓటమిని చవి చూడడం, 2018 లో కూడా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసినప్పటికీ అప్పుడున్న పరిస్థితుల కారణంగా ఓటమి పాలయ్యారు. కానీ ఈసారి మాత్రం రామగుండం నియోజకవర్గ ప్రజలు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను గెలిపించాలని కంకణం కట్టుకున్నరో ఏమో తెలియదు గాని 56,794 ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి.

# జిల్లాలో సత్తా చాటిన కాంగ్రెస్...

## ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా కాంగ్రెస్ అధికారంలోకి రానుంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావలసిన సీట్లు సొంతగానే సాధించింది. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీగా 10 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. పెద్దపెల్లి జిల్లాలో కాంగ్రెస్ తన సత్తా చాటుకుంది జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలిచారు. పెద్దపల్లి రామగుండం నియోజకవర్గలను చాలా సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది. జిల్లాలో ఎప్పుడు విలక్షణమైన తీర్పు ఇచ్చే ప్రజలు ఈసారి వన్ సైడ్ ఓట్ల వర్షం కురిపించారు. పెద్దపల్లి







కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ రమణారావు బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి పై 55108 ఓట్ల మెజారిటీతో గెలుపొందరు, రామగుండం నియోజకవర్గం నుండి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ టిఆర్ఎస్ అభ్యర్థి కోరు కంటి చందర్ పై 56794 ఓట్ల మెజారిటీతో భారీ విజయం సాధించగా, మంథని నుండి శ్రీధర్ బాబు 30787 ఓట్ల మెజారిటీతో ఐదవ సారి గెలుపొందారు..

### పెద్దపల్లి నియోజకవర్గం:

చింతకుంట విజయరమణరావు (కాంగ్రెస్)
ఓట్లు: 1,18,888
మెజారిటీ:55,108
రెండో స్థానం: దాసరి మనోహర్‌రెడ్డి(బీఆర్ఎస్)
ఓట్లు:63,780
మూడో స్థానం:దాసరి ఉష(బీఎస్పీ)
ఓట్లు10,315

### రామగుండం నియోజకవర్గం:

మక్కాన్సింగ్ రాజ్‌ఠాకూర్ (కాంగ్రెస్)
ఓట్లు: 92,227
మెజారిటీ:56,794
రెండో స్థానం:కొరుకంటి చందర్(బీఆర్ఎస్)
ఓట్లు:35,433
మూడో స్థానం: కందుల సంధ్యారాణి(బీజేపీ)
ఓట్లు:12,966

### మంథని నియోజకవర్గం:

దుద్దిళ్ల శ్రీధర్‌బాబు (కాంగ్రెస్)
ఓట్లు: 1,02,375
మెజారిటీ:30,787
రెండో స్థానం: పుట్ట మధుకర్(బీఆర్ఎస్)
ఓట్లు:71,588
మూడో స్థానం: చందుపట్ల సునీల్‌రెడ్డి(బీజేపీ)
ఓట్లు: 5,680

**1. విజయ రమణారావు కాంగ్రెస్ పెద్దపల్లి**

**2. రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ రామగుండం**

**3. దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని**

## కౌశిక్ రెడ్డి విజయంతో హుజురాబాద్ లో సంబరాలు

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గం నుండి శాసన సభ్యుడిగా టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ పై ఘన విజయం సాధించడం పట్ల ఆదివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. రామక్క పాటపై నృత్యాలు చేశారు. కౌశిక్ రెడ్డి ప్రజలకు చేసిన సేవను గుర్తించి ప్రజలు ఆయనను ఈ ఎన్నికల్లో గెలిపించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ కే. శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ కొండల్ రెడ్డి, మండల అధ్యక్షులు ఐలయ్య, కౌన్సిలర్లు తిరుమల్ రెడ్డి, ముత్యంరాజు, రమాదేవి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కుమారస్వామి, కేశిరెడ్డి లావణ్య, సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు, పుల్లూరి ప్రభాకర్ రావు, నాయకులు చింత శ్రీనివాస్, పంజాల కుమారస్వామి, చందా గాంధీ, టి. శివ కృష్ణ, మాజీ సర్పంచ్ బిక్షపతి, దిల్ శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీధర్, భూసారపు బాపురావు, రాజ పాపి రెడ్డి, సమ్మయ్య, రవి, భాస్కర్, ప్రభాకర్ రెడ్డి, శ్యామ్, సారయ్య, మధుకర్ రావు, డిష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు.

**సూర్య ఓదెల**

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు గెలుపుతో మండలంలోని గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ఓదెల మండలం నుంచి అత్యధికంగా పదివేల మూడు వందల పైచిలుకు ఓట్ల మెజార్టీ ఉండడంతో కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. విజయ రమణారావు స్వగ్రామమైన ఓదెల మండలం రూప్ నారాయణపేట గ్రామంలో విజయ రమణారావు భారీ మెజారిటీతో గెలవడంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జిలక రవి నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి ఘన స్వాగతం పలికిన బి.ఆర్.ఎస్ శ్రేణులు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి కోరుట్ల పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం వద్ద రాత్రి టిఆర్ఎస్ శ్రేణులు అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా భారీగా, బాణ సంచాలు, టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలను జరుపుకున్నారు.

## కౌశిక్ రెడ్డి విజయం పట్ల మండల నాయకుల సంబరాలు

**సూర్య, వీణవంక**

హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే గా విజయం సాధించడం పట్ల వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో మండల నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను

### - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గ ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు మరింత సేవ చేస్తానని హుజురాబాద్ నూతన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు ఆదివారం రాత్రి హుజురాబాద్ నియోజకవర్గం ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం రిటర్నింగ్ అధికారి నుండి ధ్రువపత్రం తీసుకున్న తర్వాత హుజురాబాద్ పట్టణానికి ఆయన చేరుకున్నారు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హుజురాబాద్ కు వచ్చిన పాడి కౌశిక్ రెడ్డికి టిఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు ఈలలు కేకలు నృత్యాలు చేస్తూ కౌశిక్ రెడ్డిని భుజాలపై ఎత్తుకున్నారు, మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విజయం నా బాధ్యతను మరింత పెంచిందని అన్నారు ఈ కార్యక్రమంలో కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక కౌన్సిలర్లు మారేపల్లి సుశీల రమాదేవి కొంద్ర నరేష్ అనిల్ శివకుమార్ వనిత కొలిపాక అజయ్ కొండపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## శ్రీధర్ బాబు గెలుపుతో అంబరాన్నంటిన సంబరాలు

**సూర్య ముత్తారం**

నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఆదివారం విడుదల కాగా మంథని నియోజకవర్గం నుండి దుద్దిల్ల శ్రీధర్ బాబు భారీ మెజార్టీతో గెలుపొందగా ముత్తారం మండలంలోని ముత్తారం, ఒడేడు, అడవి శ్రీరాంపూర్, ఖమ్మం పల్లి, సీతంపల్లి, రామకృష్ణాపూర్, పారుపల్లి, కేశనపల్లి, దర్యాపూర్, హరిపురం, మైదంబండ, మచ్చుపేట, లక్కారం గ్రామాలలోని కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు బాణాసంచా కాలుస్తూ, ర్యాలీలు తీస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్రావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా, ముత్తారం గ్రామ సర్పంచ్ తూటి రజిత రఫీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ఒడేడు గ్రామ సర్పంచ్ చిరుకొండ బక్కారావు, ముత్తారం మాజీ సర్పంచ్ తాటిపాముల వకుళారాణి శంకర్, బక్కతట్ల కుమార్, యూత్ అధ్యక్షులు బియ్యని శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గా సంజయ్ కుమార్ గెలుపు పట్ల సంబరాలు

**సూర్య,రాయికల్**

జగిత్యాల శాసన సభ ఎన్నికల్లో సమీప అభ్యర్థి జీవన్ రెడ్డి పై అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే గా సంజయ్ కుమార్ రెండవ సారి సాధించగా రాయికల్ పట్టణంతోపాటు,గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్,శివాజీ చౌక్,అంగడి బజార్ లలో నాయకులు టాపాకులు కాల్చి,స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజా నాయకులైన సంజయ్ కుమార్ ఎల్లప్పుడు ప్రజల కోసమే పని చేసారని,అందుకే ప్రజలు రెండోసారి ఎమ్మెల్యే గా ఆశీర్వదించారని ఇది ప్రజా విజయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ మోర హన్మండ్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,పాక్స్ చైర్మన్ లు మల్లారెడ్డి, రాజలింగం యాదవ్,రాజ రెడ్డి,పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, రైతు బధు సమితి నాయకులు,కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

